Name : ........................................................................................ Section : .............. Roll No : ...........................

C - 13



***Government***
Telugu Reader – 3

# QUARTERLY EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - I)

## ***Telugu***

**Class : 3** **Time : 2 Hours**

***Syllabus***
Lessons : 1 – 8

School Stamp

### మౌఖిక పరీక్ష

సమయం : 30 ని॥

**I. వినండి : మాట్లాడండి.**

**క్రింది చిత్రాన్ని చూడండి. ఆలోచించి జవాబులు చెప్పండి.**



**ప్రశ్నలు :**

1) చిత్రంలో ఎవరెవరున్నారు ? వాళ్ళు ఎక్కడ ఉన్నారు ?

2) చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు ?

3) చిత్రంలోని పిల్లలు పక్షులతో ఏం మాట్లాడుతుండవచ్చు ?

**II. వినండి, ఆలోచించి చెప్పండి :**

**అ) కౌరవులు భీమునికి ఎలాంటి ఇబ్బందులు కలిగించారు ? వాటిని భీముడు ఎలా ఎదుర్కొన్నాడు ?**

**ఆ) క్రింది ప్రశ్నలకు సూటిగా జవాబులు చెప్పండి.**

1) సూర్యుడు లేకపోతే ఎలా ఉంటుందో ఊహించి చెప్పండి.

2) మీ మిత్రుడికి జ్వరం వస్తే అతన్ని ఎలా పలకరిస్తారు ?

**ఇ) 'అయ్యో !' అని కుంతీదేవి ఎందుకు అరిచింది. 'అయ్యో !' అని ఇంకా ఎప్పుడెప్పుడు అంటారు ?**

**ఈ) పొదుపు విషయంలో, గాంధీగారి కథ ద్వారా మీరు ఏమి తెలుసుకున్నారు ?**

## రాత పరీక్ష

**సమయం : 1 : 30 ని॥**

---

**I. ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి. వ్రాయండి.**

**అ) క్రింది పదాలను చదవండి. గేయం ఆధారంగా జతపరచి వ్రాయండి.**

| | | |
|---|---|---|
| 1) అలరించే | బువ్వలం | జ. ________ |
| 2) వెదజల్లే | రవ్వలం | జ. ________ |
| 3) రవళించే | నవ్వులం | జ. ________ |
| 4) పాలుపెరుగు | పిల్లలం | జ. ________ |
| 5) ఎగజిమ్మే | గువ్వలం | జ. ________ |
| 6) పరుగులెత్తు | మువ్వలం | జ. ________ |

**ఆ) క్రింది వాక్యాల్లో తప్పు (X) ఒప్పులను (✓) గుర్తించండి.**

1) బస్సుచక్రం తిప్పడం బాలుకు సరదా అనిపించింది. (    )

2) సబర్మతి ఆశ్రమంలో గాంధీగారు ఉండేవారు. (    )

3) బాలు అడవిలోకి తిరిగి వెళ్ళిపోయింది. (    )

4) గాంధీగారు తమ పనులను తామే చేసుకునేవారు. (    )

**II. ఆలోచించి వ్రాయండి.**

**క్రింది వాటిలో మూడింటికి రెండు లేదా మూడు వాక్యాల్లో జవాబులు వ్రాయండి.**

1) చందమామ వెన్నెలను ఇస్తాడు కదా ! చందమామను గురించి వ్రాయండి.

2) ఇరుగుపొరుగు వారు తోడుండడం అవసరం. ఎందుకు ?

3) వరహాలయ్య రామకృష్ణుడి అమాయకత్వానికి సంబరపడిపోయాడు. నిజానికి రామకృష్ణుడు అమాయకుడేనా ? ఎందువల్ల ?

4) “కష్టసుఖాల యందు కావాలి సహకారం” అని గేయంలో ఉంది కదా దీని వల్ల మీరేమి తెలుసుకున్నారు ?

5) ఇంటిని శుభ్రం చేయడానికి ఏఏ వస్తువులు అవసరం అవుతాయో వ్రాయండి.

**III. పదజాలం.**

**అ) క్రింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదానికి వ్యతిరేకభావం వచ్చే పదంతో వాక్యాన్ని తిరిగి వ్రాయండి.**

1) పిల్లలు అరుస్తున్నారు. జ. : ________

2) సీత టీ.వీ. ముందు కూర్చుంది. జ. : ________

3) అందరూ రైలు దిగారు. జ. : ________

**ఆ) క్రింది వాక్యాలలో గీత గీసిన పదానికి తగిన అర్థాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లలో చూపించండి.**

1) పిల్లలకు కథలంటే ఆసక్తి ఎక్కువ. (          )

అ) కష్టం    ఆ) ఇష్టం    ఇ) బాధ

2) తాగే నీటిని వృథా చేయకూడదు. (          )

అ) ఆడుకోవడం    ఆ) పాడుకోవడం    ఇ) అనవసరంగా వాడడం

**IV. భాషను గురించి తెలుసుకుందాం !**

**అ) క్రింది పదాలను ధారాళంగా స్పష్టంగా చదవండి. ఒత్తు అక్షరాలకు ' ◯ ' చుట్టండి.**

1) శక్తి    2) ధర్మం    3) వ్యక్తిత్వం

4) సూర్యరశ్మి    5) ఖడ్గం    6) న్యాయం

❁ ❁ ❁